# Triumph of NIT Andhra Pradesh students in Jnana Bheri programme organized by Eluru collectorate

In response to the call given by our honourable district collector Shri K Bhaskar, NIT Andhra Pradesh students participated in the Jnana Bheri programme held at West Godavari district collectorate on 7th September 2018. In total 22 students of our institute have participated in various events. Apart from winning the hearts of audience and judges, our students won laurels' to the institute by winning prizes in various events. All participants will receive participation certificates from district collector Shri K Bhaskar, while the winners will collect their prizes from our honourable Chief Minister Shri N Chandra Babu Naidu during Yuva Tejam program to be held at Eluru. The list of winners is attached here with.

**List of winners**

| S.No. | Event Name | Name | Position | Branch and year |
|---|---|---|---|---|
| 1 | Elocution | Shiva Singh | First | 3rd year Mechanical |
| 2 | Singing solo | Chandramouli S | First | 2nd year EEE |
| 3 | Singing vocal | P. Kiranmayi | Second | 3rd year Biotechnology |
| 4 | Group discussion | Shrish Shukla<br>T. Harshini | Third | 2nd year EEE<br>3rd year Biotechnology |
| 5 | Quiz | Sai Kiran M<br>Surya Shiva P<br>Raj Kumar<br>T Harshini<br>Yeshaswin R | First | 3rd year Mechanical<br>3rd year Mechanical<br>2nd year ECE<br>3rd year Biotechnology<br>3rd year CSE |
| 4 | Painting | Venkata Sai Josna | | 3rd year ECE |
| 5 | Drawing | Aniruddha mishra | | 3rd year Biotechnology |
| 6 | Instruments | T. Uday Kumar | Second | 3rd year Civil |
| 7 | Short movie | Darla Srikanth<br>Malladi Pavan Sai<br>Ganta Aslesha Prudhvi Raj<br>Kadari Saiteja Reddy<br>Chinimill Chaitanya | Third | 3rd year Civil<br>3rd year Civil<br>3rd year Civil<br>3rd year Civil<br>3rd year Civil |
| 8 | Essay writing | Kalyan thumuluri | | 3rd year Civil |
| 9 | Dance | Samradh sharma<br>Ketan Gharte | | 2nd year ECE<br>2nd year Mechanical |


SILENCE


SILENCE





E-PAPER
September 9, 2018

# జ్ఞానభేరి.. జయభేరి

ఈ

◆ సత్తా చాటిన నిట్ విద్యార్థులు
◆ పలు అంశాల్లో బహుమతులు కైవసం

**తాడేపల్లిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, సెట్‌వెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరులోని సెయింట్ థెరిసా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జ్ఞానభేరి పోటీల్లో ఏపీ నిట్ విద్యార్థులు జయభేరి మోగించారు. తబలా, వ్యాసరచన, వక్తృత్వం, లఘుచిత్రాలు, క్విజ్, బృందచర్చ, పాటలు పాడటం వంటి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను చూపి బహుమతుల పంట పండించారు. ఆయా పోటీలకు మొత్తం నిట్ విద్యార్థులు 22 మంది హాజరవ్వగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కలిపి మొత్తం 17 బహుమతులను కైవసం చేసుకున్నారు. వీరంతా త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా బహుమతులను అందుకోనున్నారు. నిట్ డైరెక్టర్ సీఎస్పీ రావు పర్యవేక్షణలో అకడమిక్ కోఆర్డినేటర్ రవికిరణ్‌శాస్త్రి ఆధ్వర్యంలో ఆచార్యులు గంగాధరుడు, విజయ్‌కుమార్ విద్యార్థులను ఏలూరు తీసుకెళ్లారు. విజేతలను 'న్యూస్‌టుడే' శనివారం పలకరించగా తమ మనోభావాలను ఇలా వెల్లడించారు.



## ఐపీఎస్ కావాలని..



వక్తృత్వ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన ఇతని పేరు **శివాసింగ్.** తండ్రి తేజ్‌వీర్‌సింగ్ వ్యాపారి. తల్లి అంజులాసింగ్ ఉపాధ్యాయురాలు. మెకానికల్ మూడో సంవత్సరం చదువుతున్న ఇతని స్వస్థలం దిల్లీ. చిన్నప్పటి నుంచి వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ వంటి పోటీల్లో ఆసక్తి కనబరుస్తూ పాఠశాల, కళాశాల, నిట్ విద్యా సంస్థలో నిర్వహించిన పలు పోటీల్లో ఎన్నో బహుమతులను గెలుచుకున్నారు. ఐపీఎస్‌గా స్థిరపడాలన్నదే ఇతని జీవితాశయం.

## ధారావాహిక పాట పాడి..



గాయకుడిగా స్థిరపడాలని కలలు కంటూ ఆ కలను సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్న ఇతని పేరు **ఎస్.చంద్రమౌళి.** ఈఈఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇతని తండ్రి శివకుమార్ రిలయన్స్ కంపెనీలో జనరల్ మేనేజర్. తల్లి ఆనందీ విశ్రాంత పోస్టల్ అసిస్టెంట్. పాటలు పాడుతూ రాణిస్తున్న ఇతని స్వస్థలం చెన్నై. తమిళ సీరియల్ 7సి టైటిల్ సాంగ్‌ను పాడి పలువురి అభినందనలు అందుకున్నారు.

## అనర్గళంగా మాట్లాడుతూ



బృంద చర్చలో ఏ అంశంపై అయినా అనర్గళంగా మాట్లాడుతూ న్యాయ నిర్ణేతలు మనసు గెలుచుకుంటున్న ఈమె పేరు **తుమ్మల హర్షిణి.** తండ్రి శ్రీధర్ ప్రైవేటు ఉద్యోగి. తల్లి జ్యోతి ఉపాధ్యాయురాలు. బయోటెక్నాలజీ మూడో సంవత్సరం చదువుతున్న ఈమె స్వస్థలం హైదరాబాద్. పాఠశాల, కళాశాల స్థాయిలో పలు బహుమతులను గెలుచుకున్నారు. రాజస్థాన్‌లో నిర్వహించిన జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించారు. పరిశోధకురాలిగా రాణించాలన్నదే ఈమె ధ్యేయం.

## మేదస్సుతో రాణించి..



క్విజ్, బృందచర్చ పోటీల్లో రాణిస్తున్న ఈమె పేరు **ఎం. సాయికిరణ్.** తండ్రి సుధాకర్ బాబు వ్యాపారి. తల్లి ప్రశాంతి గృహిణి. మెకానికల్ మూడో సంవత్సరం చదువుతున్న ఈమె స్వస్థలం నెల్లూరు. పాఠశాల, కళాశాల స్థాయిలో పలు బహుమతులను గెలుచుకున్నారు. ఐఏఎస్‌గా స్థిరపడి పేదలకు సేవలందించాలన్నదే ఈమె ఆశయం.

## గీతాలాపనంటే మక్కువ



రాజమహేంద్రవరం చెందిన ఈమె పేరు **పీవైఎన్ఎల్.కిరణ్మయి.** ఈమె తండ్రి సుబ్రహ్మణ్యం ఉప తహశీల్దార్. తల్లి ఉమారాజేశ్వరీ సంగీత ఉపాధ్యాయురాలు. బయోటెక్నాలజీ తృతీయ సంవత్సరం చదువుతున్న ఈమె చిన్నప్పటి నుంచి పాటలు పాడటాన్ని అభిరుచిగా మలుచుకున్నారు. నిట్‌తోపాటు పాఠశాల, కళాశాల స్థాయిలో పలు బహుమతులను అందుకున్నారు. ఆచార్యురాలిగా స్థిరపడాలన్నదే ఈమె లక్ష్యం.

మనిషన్నాక కాసింత కళాపోషనుండాల.. ఇదీ ముత్యాల ముగ్గు సినిమాలో రావుగోపాలరావు డైలాగ్.. ఈ డైలాగ్‌కు తగినట్టు యువత అన్ని రంగాలపై తమ ముద్ర పడేలా చేసుకుంటున్నారు. అవసరమైన సమయంలో అందరినీ ఆశ్చర్యంలో ముంచేస్తున్నారు. గురువారం తాడేపల్లిగూడెం నిట్ విద్యార్థులు అదే చేశారు.. ఏమీ రాదు రాదంటూ ఏలూరు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే జ్ఞాన భేరి కార్యక్రమంలో తమదైన శైలిలో ఆడి పాడారు.. అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తారు.



ఏలూరులో జరిగిన జ్ఞానభేరికి తరలివెళ్లిన నిట్ విద్యార్థులు

# ఆడి..పాడి..అదరగొట్టారు!

**తాడేపల్లిగూడెం నిట్ క్యాంపస్, సెప్టెంబరు 8 :** ఎక్కడెక్కడి నుంచో వచ్చారు.. తాడేపల్లిగూడెం నిట్‌లో కలిశారు.. అభిప్రాయాలు పంచుకుంటున్నారు..ఆలోచనలు పంచుకుంటున్నారు.. జిల్లాలో ఎక్కడ ఏం జరిగినా తమ టాలెంట్ చూపించేందుకు తహతహలాడుతున్నారు. స్నేహితులతో కలిసి మేం సైతం అంటూ పోటీలో తలపడుతున్నారు. నిన్న క్యాంపస్ ఇంటర్వ్యూలలో మన వాళ్లతో పోటీ పడగా.. నేడు రకరకాల ఈవెంట్స్‌లో పోటీపడ్డారు.ఇటీవల ఏలూరులో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే జ్ఞానభేరి కార్యక్రమానికి నిట్ నుంచి 8 మంది విద్యార్థులు వెళ్లారు. తమకు వచ్చిన ఆట.. పాటలను అదరకుండా బెదరకుండా చూపించి చూపరులను ఆశ్చర్యంలో ముంచారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

## జ్ఞానభేరిలో ప్రతిభ చాటారు...

యువతలో దాగి ఉన్న ప్రతిబా పాటవాలను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జ్ఞాన బేరీ కార్యక్రమం మంచి ఫలితాలనిస్తుంది. ఇప్పటి వరకూ మరుగున పడి ఉన్న అనేక మంది విద్యార్థిని విద్యార్థుల్లోని ఎంతో ప్రతిబ వెలికితీసింది. తమలో టాలెంట్ ఉండి ప్రోత్సాహం కరువైన వారికి జ్ఞానభేరి మంచి వేదికగా మారింది. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ జ్ఞానబేజుట కార్యక్రమంలో భాగంగా ఆంధ్రపదేశ్ నిట్ విద్యార్థులు ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని డ్యాన్స్, పాటలు, గ్రూప్ డిస్కషన్, డ్రాయింగ్ వంటి వివిద సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు.

**జ్ఞానభేరిలో ప్రతిభ చాటిన నిట్ విద్యార్థులు**

**8 మంది హాజరై**
**4 బహుమతులు**

**ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ సత్తా చాటారు**

### నాలో టాలెంట్ ఇప్పుడే తెలిసింది : కిరణ్మయి, నిట్ విద్యార్థి



నా పేరు కిరణ్మయి..నాకు స్టేజ్‌పై పాడడం అలవాటు లేదు. అప్పుడప్పుడు సరదాగా కూనిరాగాలు తీస్తుంటా. అయితే ఏలూరులో నిర్వహించిన జ్ఞానభేరిలో పాటలు పాడా..ఆ తరువాతే తెలిసింది. నాలో ఇంత ప్రతిభ ఉందని.. ఇటువంటి కార్యక్రమాలు యువత అవసరం. నాకు పాటల పోటీలో ద్వితీయ బహుమతి వచ్చింది.

### మంచి ఆలోచన : శివసింగ్, నిట్ విద్యార్థి



నా ప్రతిభను కనబరిచేందుకు ఇప్పటి వరకూ సరైన వేదిక దొరకలేదు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జ్ఞానభేరి కార్యక్రమం ద్వారా నేను మంచి టాపిక్‌పై మాట్లాడాను. దాంట్లో నాకు మొదటి బహుమతి వచ్చింది. చాలా ఆనందంగా ఉంది. యువ టాలెంట్ బయటకు తీయాలనే ఆలోచన మంచిది.

### పాటలు పాడడం అంటే ఇష్టం : ఎస్. చంద్రమౌళి



నాకు పాటలు పాడడం అంటే చాలా ఇష్టం.. ఇప్పటి వరకూ కళాశాలల్లో మాత్రమే పాడేవాడిని.. అయితే తొలిసారి స్టేజ్‌పై పాడా.. జ్ఞానభేరి కార్యక్రమం ద్వారా ఏలూరులో నేను పాడిన పాటకు మొదటి బహుమతి లభించింది. ఇది నేను మర్చిపోలేని వరం. ఇంకా ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని నా ప్రతిబ చాటుతా.

### కళారంగంపై మక్కువ పెరిగింది : ఝాన్సీ ప్రీతమ్



జ్ఞానభేరి కార్యక్రమం ద్వారా కళారంగంపై మక్కువ పెరిగింది. నేను క్విజ్ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచా. ఇలాంటి కార్యక్రమాల ద్వారా నేర్చుకోవాలనే తపన పెరుగుతుంది. ప్రస్తుతం నా పరిస్థితి కూడా అలాగే ఉంది. ఇతర రంగాల్లో కూడా ప్రావీణ్యత సాధిస్తా. ఇటువంటి కార్యక్రమాలు యువతకు ఉపయోగపడతాయి.